వినాయకచవితి కాలవ్ఽ దాటని కథల పోటీలో రు. 125 మొదటి బహుమతి పొందిన రచన

# కాగితం పులి

''ఏంటా దేభ్యం మొహం, నవ్వొచ్చా, నేను ఇంటికి వచ్చే సరికి జిడ్డు మొహంతో ఇలానా వుండేది'' భర్త అన్న మాటలు గుర్తు వచ్చాయి. పెళ్ళయి సంవత్సరమైంది. మధుర స్మృతులు సరే — పెద్దగా గుర్తుంచుకోదగిన స్మృతులు కూడా లేవు. రాత్రిళ్ళు మాత్రం ఆయన ఇష్ట ప్రకారం అభిసారికలా ముస్తాబవ్వాలి. ఈయన కాస్త శుభ్రంగా వుంటే బావుణ్ను అని అనుకున్న రోజులే ఎక్కువ. ఆలోచనను పక్కకునెట్టి తన కిష్టమైన లేత ఆకుపచ్చ చీర, అదే రంగు బ్లవుజు, జడలో మల్లెలు, ముఖాన చిన్ని సూర్యుడిలా వెలిగిపోతున్న ఎర్రటి బొట్టు ముస్తాబయింది.

సాయంత్రం వీధి చివరగా ఎవరో వ్యక్తితో వస్తున్న తన భర్తని చూసి గబగబా కాఫీ సిద్ధం చేసింది. ఇంట్లోకి వచ్చిన భర్త ఆమెని చూసి మెరిసిన కళ్ళను వెంటనే ఆర్పుకుని ''సర్లే రెండు కాఫీ పట్టా మా ఫ్రెండొచ్చాడు'' అన్నాడు. కాస్త బూందీ, కాఫీ తీసుకొచ్చింది. పరిచయాలయ్యాయి. ఫ్రెండ్ ముఖంలో మెచ్చుకోలు పసిగట్టాడు. ఫ్రెండ్ వెళ్ళిం తర్వాత ''ఏంటా షోకులూ, సింగారింపులూ బజారు దానిలా'' అన్నాడు. చివుక్కుమంది మనస్సు! ఏమనే ధైర్యం లేదు.

* * *

ఆ రోజు చాలా కాలం తర్వాత ఇద్దరూ సెకండ్ షో సినిమాకు వెళ్ళారు. వీళ్ళ సీట్ల వెనుక ఇద్దరు అల్లరి కుర్రాళ్ళు చేరారు. పక్కనే మగవాడున్నాడని గూడా అధైర్యపడకుండా ఆమె మెడను వేళ్ళతో నవరించారు. ఉలిక్కిపడి కాస్త ముందుకు జరిగింది. కుళ్ళు జోకులు వేస్తూ ఆమె సన్నని నడుము కొలుస్తున్నట్లుగా చేతులు వేస్తున్నారు. భరించలేక భర్తకు చెప్పింది తను. వెనక్కు తిరిగి చూడనైనా చూడకుండా 'నువ్వే కాస్త ముందుకు కూర్చో గూడదు' అని కసిరాడు. అది గమనించి వెనకచేరిన ఇద్దరూ పెచ్చురేగిపోతున్నారు. చుట్టు పక్కలున్న వాళ్ళు గూడా ఏమీ పట్టించుకోలేదు. తను తనువెల్లా జలదరింపగా కంపరంతో ఇక ఏమాత్రం భరించ లేనట్లుగా, నాగుపాములా చివ్వున లేచి చేతిలోకి తీసుకున్న హైహీల్‌తో వెనక్కు తిరిగి ఫటాఫట్ ఫట్‌ఫట్ మని ఆగకుండా మొహాలపై కొట్టింది.



అరుస్తూ, ''ఇడియట్స్! రాస్కెల్స్!! ఆడదంటే అంత అలుసురా. ఇష్టం వచ్చినట్టు మీరంటే పడడానికీ, వాడుకోడానికీ ఒక బానిస, యంత్రం అనుకున్నార్రా స్కౌండ్రల్స్.'' వాళ్ళప్పటికే అరుస్తూ బాధతో పారిపోయారు. చుట్టు పక్కల వాళ్ళు శెభాష్ అన్నారు.

ఆ సంఘటన తర్వాత ఎప్పుడూ తన భర్త ఇష్టం వచ్చినట్టు మాట్లాడినట్టు గుర్తులేదు తనకు.

—ఎం.సి హెచ్. పూర్ణచంద్రరావు

## కాలవ్ఽ దాటని

వినాయక చవితి సందర్భంగా మేము నిర్వహించిన కాలవ్ఽ దాటని కథల పోటీకి అసంఖ్యాకంగా కథలు అందాయి. ప్రకటించినట్టుగానే ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల క్రింద ఎంపిక చేసిన మూడేసి కథల వివరాలను తెలియ జేస్తున్నాము.

### ప్రథమ బహుమతి పొందిన కథలు

1. తురాయి పూలు– జె యమ్, రాయగడ
2. చూపు - తమ్మన శశిధర కుమార్, తిరువూరు
3. కాగితంపులి - ఎం.సిహెచ్. పూర్ణచంద్రరావు, కొవ్వూరు

### రెండవ బహుమతి పొందిన కథలు

1. కాలవ్ఽ దాటని కథ - రాజ్ శ్రీనివాస్, చోడవరం

వినాయకచవితి కాలవ్ఽ దాటని కథల పోటీలో రు. 75 రెండవ బహుమతి పొందిన రచన

# ముందరి కాళ్లకు బంధం

ఇంట్లోకి అడుగు పెట్టిన తండ్రికి ఆనందంగా ఎదురు వచ్చింది హిమజ ''బాగున్నావా నాన్నా!'' అంటూ.

కూతురిని చూసిన ఆనందంతో అతనంత వరకు పడిన ప్రయాణపు బడలికను మరచిపోయి నవ్వాడు హాయిగా. ఆ నవ్వులోనే బాగున్నానన్న భావాన్ని వ్యక్తం చేశాడతను.

''అమ్మెలా వుంది? నా ఉత్తరం చేరిందా? ఎప్పుడు చేరింది? అమ్మను కూడా తీసుకురావలసింది. అమ్మ రానందా?'' తండ్రిని ప్రశ్నలతో ముంచెత్తింది హిమజ.

''ఆగాగు... కాస్త ఆయన్ని స్థిమిత పడనీ! మామయ్య గారూ! బాగున్నారా? అత్తయ్య గారెలా వున్నారు?''అంటూ లోపల గదిలోంచి వచ్చిన శ్రీనాధ రావు అడిగాడు.

''నన్ను ఆగమని చెప్పి మీరూ ప్రశ్నలతో రెచ్చిపోతారేం?'' విసుక్కుంది హిమజ.

వారి ఆప్యాయతకు కరిగిపోయాడు ఆయన.

''లేవండి నాన్నా! ఉదయం ఎప్పుడు తిన్నారో ఏమిటో! మీ రసలే ఆకలికి ఆగలేరు'' ఆప్యాయంగా అన్నది హిమజ. లేచి బాత్రూంలోకి వెళ్ళారు ఆయన.

భోజనం దగ్గరకు వచ్చేసరికి అల్లుడు ఆయన కోసమే చూస్తూ వున్నాడు.

''అదేమిటి బాబూ... నువ్వింకా భోం చేయ లేదూ?'' ఆశ్చర్యంగా అడిగాడాయన.

''మీరొస్తారనే ఎదురు చూస్తున్నానండీ..'' నవ్వుతూ అన్నాడతను.

''అసలు స్టేషన్‌కే రావాలని తయారయారు. కానీ, ఇంతలో మీరే వచ్చేసారు. కదండీ...'' భర్త వంక ఓరగా చూస్తూ అంది హిమజ.

అతను ఒక్క క్షణం ఆశ్చర్యపోయి, తిరిగి అంతలోనే తేరుకుని ''అదే... రావాలనుకున్నాను..'' అన్నాడు తడ బాటుగా.

# కథల పోటీ ఫలితాలు

2. ముందరికాళ్ళకు బంధం - ధనరాజ జ్ఞానేశ్వర్
3. నైజం - శ్రీమతి కె. జ్యోతిప్రకాష్, ధవళేశ్వరం

**మూడవ బహుమతి**

**పొందిన కథలు**

1. సెంటిమెంట్ - వడ్లమూడి దుర్గాంబ, శ్రీశైలం ప్రాజెక్ట్
2. ఒక బాల్యంబు - ఎల్.ఉమాజీ, మణుగూరు
3. తెల్లారింది - శివమూర్తి, ఆత్మకూరు, మహబూబ్‌నగర్ జిల్లా.

పై బహుమతులు పొందిన కథలకు వరుసగా రు. 125, 75, 50 చొప్పున పారితోషికం వుంటుంది. ఇవిగాక, దాదాపు 50 కథలను సాధారణ ప్రచురణకు ఎంపిక చేశాము. ఆయా రచయితలకు వ్యక్తిగతంగా తెలియజేస్తాము. సాధారణ రచనలకు 30 రూపాయిల పారితోషికం వుంటుంది. విజేతలకు, పాల్గొన్నవారికీ అభినందనలు.

— ఎడిటర్

వినాయకచవితి కాంప్స్ దాటిన కథల పోటీలో

రు.50 మూడవ బహుమతి పొందిన రచన

## సెంటిమెంట్

ఈ ప్రపంచంలోకెల్లా విచిత్రమైన వ్యక్తి నాకు నా భార్యే! ఆమె అంతటి పక్కా ప్రాక్టికల్ మనిషిని నేనింత వరకు చూడలేదు! చూడబోను కూడా! చెబితే మీరే ఆశ్చర్యపోతారు. మా పెళ్ళయిన తరువాత "నన్ను మొదటిసారి చూసినపుడు నువ్వెలా స్పందించావ్ సుజా" అంటే "స్పందనేమిటి నా స్పెప్స్! మీలో నాకు లోపాలేమీ కన్పించలేదు ఓ.కే. అన్నాను" అంది.

అప్పట్నించి ఈనాటివరకు నేను ఒకరి కళ్ళలోకి ఒకరు చూసుకుంటూ అందమైన సాయంత్రాలు గడపడం, ఆమె తెల్లని చీర, మల్లెపూలతో నా కోసం



ఎదురుచూడడం, నేనొచ్చేవరకు భోంచేయకుండా ఆగడం ఇలాంటి చిన్న చిన్న అనుభూతుల్ని (నా దృష్టిలో ఎంతో పెద్దవి) ఎన్నో కోల్పోయాను. నేనంటే సరే అలవాటుపడిపోయాను. పిల్లల్నీ అలాగే పెంచు తుంది. అదేమంటే "వాళ్ళని 'సెంటిమెంటల్ ఫూల్స్'గా తయారుచేయడం నాకిష్టం లేదు" అంటుంది.

ఆరోజు ఆదివారం. నాకు పిల్లలతో కలిసి భోజనం చేయడమంటే ఇష్టం. ఆమె దృష్టిలో అది కూడా వెధవ సెంటిమెంటే. "ఎవరికి ఆకలయితే వాళ్ళు తింటారు. ఒకరి కోసం ఒకరు తింటారా" అంటుంది. నేనూ పిల్లలూ తినేసరికే రెండయింది. తను ఇంకా భోంచేయలేదు. పనేమీలేదు. వూరికే కూర్చుంది. "అదేంటి భోంచెయ్యవూ!" అన్నాను ఆశ్చర్యంగా. "ఎందుకో తినాలనిపించడం లేదండీ!" అంది. "ఏం ఒంట్లో బాలేదా" అన్నాను ఆత్రంగా. "అబ్బే అదేం లేదు, ఎందుకోమరి". మూడయింది! నాలుగయింది. చెప్పినా వినే మనిషి కాదని నేనూ చెప్పలేదు.

నాలుగున్నరవుతుండగా ఇంటి ముందు "మాతా అన్నపూర్ణేశ్వరీ" అని కేక వినబడింది. "ఇప్పుడేం అన్నం" అని నేనసే లోపునే లోపల్నించి పళ్ళెంలో అన్నం కూరలతో వచ్చింది సుజాత. "ఏం తాతా ఇప్పుడా రావడం! లేటయిందేం!" సుజాత ఆప్యాయంగా అడుగుతోంది. "జొరమొచ్చినాదమ్మా. నీ చేతి పెసాదం తింటేగాని తగ్గదు తల్లీ" అతనంటున్నాడు.

సుజాత నవ్వుతూ లోపలికొచ్చి అక్కణ్ణించి నేరుగా వంటింట్లోకెళ్ళి తనకి వడ్డించుకోసాగింది. నేను గమనిస్తూనే వున్నాను. అప్రయత్నంగా నా పెదవులపై నవ్వు విరిసింది. "నువ్వు ఓడిపోయావ్ సుజా" "ఏమిటి" అంది. "నువ్విప్పటి వరకూ అన్నం తినక పోవడానికి కారణం ఆ భిక్షగాడు. వాడికి పెట్టనిదే నువ్వు తిన్లేకపోయావ్. మెదడు ప్రాక్టికల్‌గా ఆలోచించినంత మాత్రాన, మనసుని చంపేయలేవు సుజా, ఒప్పుకుంటావా?" ఆమె ఆశ్చర్యంగా నావైపు కళ్ళు పెద్దవి చేసి చూసింది. ఆ కళ్ళలో ఏదో కొత్త వెలుగు కనబడింది. కనపడిందా, నా భ్రమా?

— వడ్లమూడి దుర్గాంబ



ఉబ్బి తబ్బిబ్బై పోయాడు ఆయన. తన కోసం అల్లుడు స్టేషన్‌కి రావాలనుకోవడం, తన కోసమే భోజనం చెయ్యకుండా ఎదురు చూడడం... సామాన్యమైన విషయాలు కావు మరి! ఎప్పుడూ మొహం ముటముటలాడించే మనిషి ఇలా ప్రవర్తించడం వింతే కదా! ఆ వింత కూడా అతనంతగా పట్టించుకోలేదు.

మనిషికి మార్పు సహజమే కదా! అల్లుడు కూడా మారిపోయాడేమోననుకున్నాడు ఆయన.

తింటున్నంత సేపూ- అల్లుడు అది వడ్డించుకోమనీ, ఇది వడ్డించుకోమనీ చొరవగా అతని ప్లేట్లో రకరకాల వంటకాలు వేస్తూనే వున్నాడు వద్దన్నా వినకుండా. పక్కనే నిల్చున్న కూతురు కూడా అతడి మాటకు వత్తాసు పలుకుతూ వద్దంటున్నా తినమని ప్రోత్సహిస్తోంది. కూతురు, అల్లుడు తన పట్ల చూపుతున్న ఆదరణకు ఆ తండ్రి హృదయం ఉప్పొంగిన కడలి కెరటంలా విరుచుకుపడసాగింది.

భోజనం పూర్తి కాగానే అల్లుడు టవల్ అందించాడు. కూతురు తాంబూలం అందించింది.

హాయిగా కూర్చున్న తరువాత- ఆ విషయం ఈ విషయం మాట్లాడుతూ, చిన్నగా అసలు సంగతి బయట పెట్టింది హిమజ.

పక్కనే శ్రీనాథరావు న్యూస్ పేపర్ చదువుతూ కూర్చున్నాడు.

"మీ అల్లుడి గారికి ఆఫీసుకీ, ఇంటికీ చాలా దూరం కద నాన్నా! ప్రతి రోజూ సిటీ బస్‌లలో అక్కడికీ, ఇంటికీ తిరగలేక యాతన పడుతున్నారనుకో! పోనీ అక్కడే ఎక్కడయినా దగ్గర్లో ఇల్లు అద్దెకు తీసుకుందామంటే అద్దె బరువు మొయ్యలేము. అందుకని... తండ్రి తన మాటలు వింటున్నాడా లేదా అని చూసింది హిమజ. తరువాత అంది.

"... మీకు ఇల్లు కట్టుకోవడానికి లోను సాంక్షనయిందని తెలిసింది. దాంట్లో ఓ పది హేను వేలు ఇస్తే ఆయన ఓ స్కూటరు తీసుకుంటారు..."

నములుతున్న తాంబూలం చేదెక్కినట్టయింది ఆ తండ్రికి.

- ధనరాజ జ్ఞానేశ్వర్